


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:20 WEDNESDAY,JUNE 17,2026 PAGES:20 COST: 5/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :20 బుధవారం, జూన్ 17, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

- రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!
- భాగ్యనగరంలో ఓ రోడ్డుకు ట్రంప్ పేరు
- జూన్ 23న అధికారిక ప్రారంభోత్సవం
- సీఎం రేవంత్, అమెరికా రాయబారి హాజరు
- ఐటీ బంధాన్ని బలోపేతం చేసేందుకేనన్న ప్రభుత్వం
- బీజేపీ తీవ్ర అభ్యంతరం

భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' గా నామకరణం చేయనున్నారు. 2





# మెట్రోపై రగడ..

## ఐఆర్ఎఫ్‌సీ రుణాలకు సాంకేతిక ఇబ్బందులున్నాయి: కిషన్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న కిషన్‌రెడ్డి
- మెట్రో విస్తరణకు సహకరిస్తున్నామని వ్యాఖ్య
- అభివృద్ధిపై తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్న కేంద్ర మంత్రి
- తాను చెబితే ప్రాజెక్టులు ఆగవన్న కిషన్‌రెడ్డి
- దిగజారుడు రాజకీయాలు చేయొద్దంటూ విమర్శలు

తెలంగాణ పత్రిక: హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకుంటోందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఖండించారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని 2లో

# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి

తెలంగాణ పత్రిక : ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మిగతా2లో




# ఓటరు జాబితా సవరణ...

## బూత్ లెవల్ క్యాడర్ కు మంత్రి సీతక్క దిశానిర్దేశం

- బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారన్న సీతక్క
- ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపు

తెలంగాణ పత్రిక: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తెలంగాణ మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని 2



# బీజేపీ తొత్తుగా కేంద్ర ఎన్నికల సంఘం




## మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు
## కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ కౌంటర్

తెలంగాణ పత్రిక :ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగి స్తుందన్నారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. మిగతా2లో



# ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యం

మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణ పత్రిక: రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. మిగతా2లో



# పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్


- రేవంత్ అన్నదమ్ములే కోటీశ్వరులయ్యారంటూ హరీశ్ రావు ఫైర్!
- గురుకుల పాఠశాలల్లో భారీ కుంభకోణం జరిగిందన్న హరీశ్
- తమ శాఖల్లో ఏం జరుగుతోందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా
- పిల్లలకు ఇచ్చే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా అని మండిపాటు

వివరాలు2లో

# దేశ రాజధాని ఢిల్లీ జనాభా భారీగా పెరిగింది

## సెన్సస్ తొలిదశ గణాంకాలు వెల్లడి

- సెన్సస్ 2027 తొలి దశలో 2.3 కోట్లు దాటిన ఢిల్లీ జనాభా
- 2011తో పోలిస్తే 15 ఏళ్లలో 37.5 శాతం వృద్ధి నమోదు
- ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 28 లక్షల మంది జనాభా



తెలంగాణ పత్రిక: దేశ రాజధాని ఢిల్లీ జనాభా అనూహ్యంగా పెరిగింది. జనగణన 2027లో మిగతా12లో



2

## అడవిలో అన్నలపై కవిత కీలక వ్యాఖ్యలు

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

12

# ట్రంప్‌తో చర్చల కోసం ఇరాన్ వినూత్న వ్యూహం

- ట్రంప్‌తో శాంతి చర్చల కోసం సైకాలజిస్టులను నియమించిన ఇరాన్
- ట్రంప్ మానసిక ప్రవర్తనను అంచనా వేయడమే లక్ష్యం
- ఈ వ్యూహం ఫలించిందని.. ట్రంప్ స్పందన మెరుగైందని వెల్లడి
- నాలుగు నెలల చర్చల తర్వాత ఇరు దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం
- స్విట్జర్లాండ్‌లో జరగనున్న ఒప్పందంపై సంతకాల కార్యక్రమం

2





## టీజీ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేటీ

తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 12



## తెలంగాణలో వివిధ కమిషనరేట్ల పరిధిలోపల ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు

12

- గంజాయి,డ్రగ్స్ వినియోగం పై భారీగా ఫిర్యాదులు
- మంగళవారం ఈగల్ ఫోర్స్
- అదుపులో 19 మంది

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

-మొదటిపేజీ తరువాయి:
భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' గా నామకరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4)కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

**గ్లోబల్ సిటీగా మార్చే వ్యూహం.. రేగిన రాజకీయ సెగ**

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల హబ్‌గా మార్చడంలో భాగంగా కీలక రహదారులకు గ్లోబల్ బ్రాండ్లు, ప్రముఖుల పేర్లు పెట్టే బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. ఇటీవల రావిర్యాల ఇంటర్‌ఛేంజ్‌కు పారిశ్రామిక దిగ్గజం 'రతన్ టాటా' పేరు పెట్టిన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లను కూడా కొన్ని జంక్షన్లకు పెట్టాలని భావిస్తోంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కంటే ముందే అంతర్జాతీయ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయంపై రాష్ట్రంలో రాజకీయ రగడ మొదలైంది. రోడ్ల పేర్ల మార్పుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పుబడుతోంది. అయినప్పటికీ, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రొఫైల్ మరింత పెరుగుతుందని, ఐటీ రంగంలోని లక్షలాది మంది యువ నిపుణులకు అమెరికా కంపెనీలతో మరిన్ని కొత్త అవకాశాలు దక్కుతాయని మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి

-మొదటిపేజీ తరువాయి:
బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

**వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..**

వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు.

**కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..**

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బీజేపీ తొత్తుగా కేంద్ర ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

-మొదటిపేజీ తరువాయి:
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు.
ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యంగ్యంగా అన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీపరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. ఆ కారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు. దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదని.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించి.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యం

-మొదటిపేజీ తరువాయి:
ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

# ట్రంప్‌తో చర్చల కోసం ఇరాన్ వినూత్న వ్యూహం

-మొదటిపేజీ తరువాయి:
పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో జరిగిన శాంతి చర్చల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలిని ఎదుర్కోవడానికి ఇరాన్ ఒక అసాధారణమైన మార్గాన్ని అనుసరించినట్లు సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ట్రంప్ మానసిక స్థితిని అంచనా వేయడానికి, ఆయన ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి ఇరాన్ ఇద్దరు సీనియర్ సైకాలజిస్టుల సహాయం తీసుకున్నట్లు ఒక కథనం వెల్లడించింది. ట్రంప్ ఎప్పటికప్పుడు మారే స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, చర్చల ప్రక్రియను సులభతరం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇరాన్‌కు చెందిన ఒక అధికారి మాట్లాడుతూ.. "ట్రంప్ ప్రవర్తనలో మానసిక రుగ్మత ధోరణులు ఉన్నాయని మేము భావించాము. అందుకే చర్చలకు సంబంధించిన సలహాదారుల బృందంలో ఇద్దరు సీనియర్ సైకాలజిస్టులను చేర్చాము. వారి సహాయంతో ట్రంప్‌నకు పంపే సందేశాలను జాగ్రత్తగా రూపొందించాము" అని పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఇస్లామాబాద్‌లో తొలి విడత చర్చలు ముగిసిన తర్వాత ఇరాన్ ఈ మానసిక నిపుణుల సలహాలు తీసుకోవడం ప్రారంభించినట్లు సమాచారం. ఈ వ్యూహం ఫలించిందని, తమ సలహాదారుల సిఫార్సులను పాటించడం మొదలుపెట్టినప్పటి నుంచి ట్రంప్ స్పందనలో స్పష్టమైన మెరుగుదల కనిపించిందని ఆ అధికారి వివరించారు. భవిష్యత్తులో ఈ చర్చల వివరాలు బయటకు వస్తే, తమ పద్ధతులు ఎంత పకడ్బందీగా ఉన్నాయో స్పష్టమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రవర్తనపై అమెరికాలోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ ఏడాది మొదట్లో రాయిటర్స్/ఇప్సోస్ నిర్వహించిన ఒక సర్వేలో 10 మంది అమెరికన్లలో 6 మంది ట్రంప్ వయసు పెరిగేకొద్దీ ఆయన ప్రవర్తన అస్థిరంగా మారిందని అభిప్రాయపడ్డారు. వీరిలో 89% డెమోక్రాట్లు, 30% రిపబ్లికన్లు ఉండటం గమనార్హం. 2025 జనవరిలో 80 ఏళ్ల వయసులో ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అమెరికా చరిత్రలోనే అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా రికార్డు సృష్టించారు. అప్పటి నుంచి ఆయన పలు దేశాల నుంచి దిగుమతులపై భారీ సుంకాలు విధించడం, అక్రమ వలసదారులను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా ఫెడరల్ ఏజెంట్లను మోహరించడం వంటి వేగవంతమైన, దూకుడైన నిర్ణయాలు తీసుకున్నారు. అనేకమంది విశ్లేషకులు గెలవడం కష్టమని భావించిన యుద్ధంలోకి కూడా అమెరికాను నడిపించారు. దాదాపు 4 నెలల పాటు సాగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై స్విట్జర్లాండ్‌లో శుక్రవారం సంతకాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ తరఫున పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ పాల్గొంటారని ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి మజీద్ తఖ్త్-రవంచి తెలిపారు.

# మెట్రోపై రగడ..

-మొదటిపేజీ తరువాయి: మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో రేవంత్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 అమలుకు కేంద్రం రూ.1,200 కోట్లు అందించిందని వెల్లడించారు. మెట్రో విస్తరణ కోసం మరింత చురుగ్గా పనిచేయాలని తానే రేవంత్‌రెడ్డికి లేఖ రాశానన్నారు. ఐఆర్ఎఫ్‌సీ ద్వారా రుణం పొందేందుకు కూడా కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. ఐఆర్ఎఫ్‌సీ రూ.13 వేల కోట్ల రుణ ప్రతిపాదన విషయంలో కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని తెలిపారు. వాటిని కేంద్రంతో చర్చించి పరిష్కరించుకోవాల్సింది పోయి రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు. ఆ సమస్యను తనపై నెట్టేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిపై తమకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ ప్రాజెక్టు, ఎన్‌టీపీసీ విద్యుత్ ప్రాజెక్టు, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమానికి అవసరమైన రుణాల మంజూరుకు కూడా కేంద్రం ఎన్ఓసీ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కేంద్రం ఎలాంటి వివక్ష చూపదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడకుండా అభివృద్ధి అంశాలపై కేంద్రంతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. కిషన్‌రెడ్డి చెప్పినంత మాత్రాన ప్రాజెక్టులు ఆగిపోవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని రేవంత్‌రెడ్డికి హితవు పలికారు.

# ఓటరు జాబితా సవరణ...

-మొదటిపేజీ తరువాయి: బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన హ్యాండ్‌బుక్‌లోని నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు అండగా నిలవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతినకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్..

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల టెండర్లలో ఏకంగా రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ విసిరిన సవాళ్లకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. గురుకులాల్లో యూనిఫాంలు, ట్రైల కోసం రూ. 1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, చికెన్, గుడ్ల కోసం రూ. 800 కోట్లకు టెండర్లు పిలిచారని, ఈ రెండు కలిపితేనే రూ. 2,000 కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. తమ శాఖల్లో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. చివరకు గురుకులాల్లో చదువుకునే పేద పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ముందు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా కోటీశ్వరురాలు కాలేదని, అయితే రేవంత్ అన్నదమ్ములు మాత్రం కోటీశ్వరులయ్యారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా మొత్తం టెండర్లు పిలుస్తూ, ఆ నిధులన్నీ తన అన్నదమ్ములకే కట్టబెడుతున్నారని.. అందుకే ఈ వ్యవహారాలు రాష్ట్ర మంత్రులకు కూడా తెలియడం లేదని ఆరోపించారు.

## అడవిలో అన్నలపై కవిత కీలక వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి: టీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మావోయిస్టుల ఉనికిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అడవుల్లో మావోయిస్టులు ఉన్న సమయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించేవారని, ప్రస్తుతం వారు లేకపోవడంతో అధికారుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఆమె చేపట్టిన 'బాయి బాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. తన వారం రోజుల పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ఆర్కే-7 గని వద్దకు చేరుకున్న కవితను పోలీసులు, సింగరేణి భద్రతా సిబ్బంది గేటు వద్దే అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు వాగ్వాదం నెలకొంది. చివరకు ఆమె ఆంక్షలను అధిగమించి ముందుకు సాగి, కార్మికులతో సమావేశమయ్యారు. మందమర్రిలోని కాసిపేట-1 గని నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కవిత, పర్యటనలో రెండో రోజైన సోమవారం ఈ ఘటనను ఎదుర్కొన్నారు. గేట్ మీటింగ్ నిర్వహించకుండా అధికారులు అడ్డుకోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె ధ్వజమెత్తారు. గతంలో కార్మికుల సమస్యలపై రాహుల్ గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతానికి వచ్చినప్పుడు లేని ఆంక్షలు ఇప్పుడు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. కేవలం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆమె ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తే టీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని కవిత హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి సమస్యలు, ఓపెన్‌కాస్ట్ గనుల విస్తరణ వంటి అంశాలపై నేరుగా కార్మికులతో చర్చించేందుకే తాము 'బాయి బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



చందుర్తి మండలం, జూన్ 16,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు (ఆత్మ) కమిటీ డైరెక్టర్ మ్యాదరి లక్ష్మి రాజంను మంగళవారం కిష్టంపేట గ్రామస్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు . నిగర్వి స్వభావంతో, చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మ్యాదరి లక్ష్మి రాజం కి ఇటీవల ఆత్మ కమిటీ డైరెక్టర్గా బాధ్యతలు దక్కిన సందర్భంగా ఈ సన్మానం చేపట్టారు.ఈ సందర్భంగా మ్యాదరి లక్ష్మి రాజం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమాకానికి కృషి చేసిన వేములవాడ నియోజక వర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం రుద్రంగి మార్కెట్ డైరెక్టర్ కరీం ను గ్రామ రైతులు సన్మానించారు. ఈ సంద ర్భంగా రైతు బోరిగే ప్రసా ద్ మాట్లాడుతూ, ఇటీవల మక్కల కొనుగోలుకు కృషి చేసి,రైతులకు అండగా ని లిచినందుకు రుద్రంగి మార్కెట్ డైరెక్టర్ కరీంను అభినందించి గ్రామ రైతు లు సన్మానించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమం లోనాయకులు అంబిరి మహేష్, నాగుల రవి,బోరిగే ప్రసాద్, చిలివేణి రవి, వద్నల మల శం,అంబిరి ప్రభాకర్,చిగుర్ల మల్లేశం గ్రామస్తులు రాజేశం, శేఖర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ధనంజయ

చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 16



మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెట్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలోమున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందినీ, ఈనెల జూన్ 18 19 తేదీలలో మున్సిపల్ ఆఫీసుల వద్ద నిరాహార దీక్షలు చేయాలని, జూన్ 22వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. జూన్ 29 30 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్ల ముందు ధర్నాలు చేపట్టాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల మంది మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు పస్తులు ఉంటూ, అర్ధాకలితో జీవితాలు గడుపుతూ, అతి తక్కువ వేతనాలను పొందుతూన్న కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 వ పిఆర్సి ప్రకటించి 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కార్మిక సంఘాలు, కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల ఆక్రందనలు పట్టించుకోకుండా, కనీస వేతనం 26000 పెంచకుండా కేవలం 16 వేల 600 ఇస్తూ మున్సిపల్ కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడుతూ, కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితులలో మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు పోరాట బాట పట్టాల్సి వచ్చిందని అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిమాండ్లను జిల్లా పరిధిలో ఉన్న లోకల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దప దశల వారి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. జూలై 12న హనుమకొండలో జరుగు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో తదుపరి పోరాట కార్యక్రమం చలో హైదరాబాద్, సమ్మె గురించి చర్చించి ప్రకటించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలన్నింటిని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని, స్థానిక సమస్యలను మునిసిపల్ అధికార వర్గం వెంటనే పరిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియుఎ సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, సిఐటియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

## వినియోగించుకోవాలని కౌన్సిలర్ కునారపు మానస





రాయికల్ మండల జూన్ 16(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలో గల ఎనిమిదవ అంగన్వాడీ కేంద్రంలో తేదీ 16-06-2026 మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐదవ వార్డ్ కౌన్సిలర్ కునారపు మానస చేతుల మీదుగా అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలకి యూనిఫాంలో పంపిణి చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీలో ప్రీస్కూల్ కి నమోదు చేయాలని అంగన్వాడీలోని విద్య పిల్లల భవిష్యత్తు బంగారు బాట లాగా ఉంటుందని వారికి మానసిక ఒత్తిడి లను లేకుండా భుజాల బరువు లేకుండా ఆటపాటల యందు విద్యను అందిస్తూ పిల్లల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని మరియు ప్రైవేట్ స్కూల్ పై అదనపు భారంగా ఫీజులు చెల్లించనవసరం లేకుండా వారికి విద్య ఆరోగ్యం భోజన సదుపాయాలతో పాటు వారి ఆయురారోగ్యాలను మెరుగుపరచడానికి అంగన్వాడీ ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి , అంగన్వాడీ టీచర్లు మిట్టపల్లి పద్మ ,ఉప్పుల రమాదేవి, దీకొండ ఉమాదేవి, ఆయమ్మలో సుభద్ర ,స్వరూప, ప్రీస్కూల్ పిల్లల, తల్లులు పిల్లలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన పసిపాపకు ఆర్థిక సహాయం అందజేత

-ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు ‘ పెగడపల్లి వాసి శేఖర్ యాదవ్’!

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 16. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, “మేము ఎక్కడ బతికినా.. పుట్టిన ఊరిపై మమకారం చావలేదు. కొత్తగూడ మండలం నుండి ఎవరైనా కష్టాల్లో ఉంటే.. ఆ కష్టం తీరే వరకు నిద్రపోని మనసు నాది.” -- ఇవి కేవలం మాటలు కావు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లి బిడ్డ నాలబాల శేఖర్ యాదవ్ చేస్తున్న నిరంతర కృషికి నిదర్శనం. గ్రామానికి చెందిన సోమయ్య యాదవ్ కుమారుడు శేఖర్ యాదవ్, బతుకుదెరువు కోసం 24 ఏళ్ల క్రితమే హైదరాబాద్కు వలస వెళ్లారు. నగర జీవితంలో ఎంత బిజీగా ఉన్నా, సొంత గడ్డపై ప్రేమను మాత్రం మర్చిపోలేదు. చిన్నతనంలోనే కష్టాల విలువ తెలిసిన వ్యక్తి కావడంతో, తోటి వారి కష్టం అంటే ఆయనకు వెన్నులో వణుకు పుడుతుంది. ?ఇటీవల, బత్తలపల్లికి ఖతీఊ సంగీ దేవరాజ్, సుజాత తన చిన్నారిపాప కాలినగాయాలతో తీవ్ర వేదన అనుభవిస్తు ఉండగా, ఆ కుటుంబం పడుతున్న ఆవేదనను చూసి శేఖర్ యాదవ్ చలించి పోయారు. కన్నీళ్లతో ఉన్న ఆ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పడమే కాకుండా, తనవంతు సాయంగా 5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. పల్లెటూరి మనసు పసిబిడ్డ మనసులాంటిది. అక్కడ ప్రేమ, అభిమానాలు చాలా స్వచ్ఛమైనవి” అని ఆయన చెబుతుంటే, ఆయన గొంతులో పల్లెపై ఉన్న మమకారం స్పష్టంగా వినిపిస్తుంది. కొత్తగూడ మండలం నుండి వైద్యం కోసం లేదా ఏ అవసరం కోసం హైదరాబాద్ వచ్చినా, వారికి ఒక పెద్దన్నలా అండగా నిలబడుతున్న శేఖర్ యాదవ్, నేటి తరం యువతకు ఆదర్శప్రాయం. ?నిజమైన మానవత్వం అంటే ఇదే. పల్లెతల్లి రుణం తీర్చుకుంటున్న ఇలాంటి గొప్ప మనసున్న, నాలబాల శేఖర్ యాదవ్ కు కొత్తగూడ మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

-గుండెంగ గ్రామ పంచాయతీ గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం

-ప్రైవేటు పాఠశాల వాహనాల రాకపోకలపై నిషేధం



గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 16.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, గుండెంగ గ్రామపంచాయతీలో, జూన్ 10న జరిగిన గ్రామసభలో, గుండెంగ గ్రామానికి చెందిన గ్రామస్తులందరూ తమ తమ పిల్లలను, ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలోనే చేర్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలోనే, గుండెంగ గ్రామంలో ప్రైవేట్ స్కూల్ వాహనాల రాకపోకలను గ్రామ పంచాయతీ నిషేధించింది. ఈ మేరకు గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి సంబంధిత వాహనాలకు నోటీసులు జారీ చేసినట్లు గ్రామ సర్పంచ్ బోడ రాజి తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలో కి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బోడ కిషన్, మాజీ సర్పంచ్ మంగీలాల్ లు ఇరువురు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తూ.. తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోతు మంజుల, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట’ కార్యక్రమం ప్రారంభం



ఇల్లంతకుంట జూన్ 16 తెలంగాణ పత్రిక

కొత్త విద్యా సంవత్సరం ఆరంభంతో ‘అమ్మ మాట - అంగన్వాడి బాట’ కార్యక్రమం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. సర్పంచ్ మామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 2 సంవత్సరాలు దాటిన 5 సంవత్సరాల లోపు ప్రతి బిడ్డను సమీప అంగన్వాడి కేంద్రానికి తప్పనిసరిగా పంపించాలి. అక్కడ పిల్లలకు పౌష్టికాహారం, బాలల గీతాలు, ఆటపాటల ద్వారా ప్రీ-ప్రైమరీ విద్య అందిస్తారు. ఇది పూర్తిగా ఉచితం” అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.అంగన్వాడి టీచర్లు చిన్నారులతో ఆటల పోటీలు నిర్వహించి, స్లేటు-బలపంతో అక్షరాలు దిద్దించారు. పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంకు వద్ద పోలీస్ బందోబస్తు..!

-చైన్ స్నాచింగ్ కు చెక్

-బ్యాంకు వద్ద మహిళలకు రక్షణగా రంగంలోకి దిగిన కొత్తగూడ పోలీసులు




కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 16. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో గల ఇండియన్ బ్యాంక్ వద్ద మహిళల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మహిళల సంఘాలకు లోన్లు, బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు వచ్చే మహిళలను లక్ష్యంగా చేసుకొని, గొలుసు దొంగతనాలు.. చైన్ స్నాచింగ్ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, పోలీసులు అప్రమత్తం అయ్యారు. స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యం లో పోలీసు బృందం బ్యాంక్ వద్ద బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ?ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బ్యాంక్ వద్దకు వచ్చే మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు

# ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను
## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి. గితే



ఇల్లంతకుంట, జూన్ 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, నేర చరిత్ర కలిగిన వారి వివరాలను పరిశీలించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి మత్తుకు యువత బానిసకావద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వర్ రావు, ఎస్ఐ సిరిసిల్ల అశోక్, సిబ్బంది ఉన్నారు.

## వర్షాల కోసం కందికట్కూర్‌లో కప్పతల్లి ఆట



ఇల్లంతకుంట జూన్ 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో వర్షాలు కురవాలని చిన్నపిల్లలు కప్పతల్లి ఆట ఆడారు. కప్పతల్లి కప్పతల్లి కడుపే నిండే అంటూ పాటలు పాడుకుంటూ గ్రామంలో ఇంటింటికి తిరిగారు. వర్షాలు కురిసి పంటలు పండాలని దేవుడిని ప్రార్థించారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: ఎస్ఐ అశోక్




ఇల్లంతకుంట జూన్ 16, తెలంగాణ పత్రిక

ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు.రాజీ పడదగిన క్రిమినల్ కంపోండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ, నిర్వహణ, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, చిన్న పెట్టి కేసులు పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని కోరారు.

## జగిత్యాల జిల్లాలో పలు పాఠశాలలో తనిఖీ చేసిన డిఇఓ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16



రేపటినుండి పాఠశాలల పున ప్రారంభం సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రాము తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులను విద్యాబోధనకు అనుకూలంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో జరుగుతున్న విద్యా కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఎక్కువ అడ్మిషన్లు పెంచుకోవాలని సూచించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేద పండితుల ఆశీర్వచనాలతో న్యాయమూర్తి శివనాయక్ జన్మదిన వేడుకలు

భద్రాచలం, జూన్ 16: (తెలంగాణ పత్రిక)

భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీ శివనాయక్ గారి జన్మదిన వేడుకలను భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలతో ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, న్యాయమూర్తి శ్రీ శివనాయక్ గారికి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ దుర్గాభవాని, అసిస్టెంట్



పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ శ్రీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, కోశాధికారి దన్నాన రాము, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి పాల్గొన్నారు. అలాగే సీనియర్ న్యాయవాదులు ఎంవీ రమణారావు, గోడపర్తి నాగరాజు, రావి రామ్మోహన్, ఆర్. జయరాజ్, పీ. మస్తాన్ బాబు, అరుణ్ చంద్, అరుణ శ్రీ, తిరుమలరావు, అవునూరు సత్యనారాయణ, ఎంవీ రమణ, ఎస్. మల్లేష్, నర్మదా, ఎస్. సతీష్, పీ. రవి వర్మ, గౌతమ్, వలవల సురేష్, వి. రవితేజ, గాయత్రి, కారం రమేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమూర్తి శ్రీ శివనాయక్ గారు ప్రజలకు న్యాయ సేవలు అందిస్తూ, న్యాయ వ్యవస్థలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం న్యాయమూర్తి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు రూ.4 కోట్ల నిధులతో నూతన భవనం





-సంస్థల సామాజిక బాధ్యత నిధులతో పాఠశాల పునర్నిర్మాణానికి భూమిపూజ
-చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 16,(తెలంగాణ పత్రిక) ప్రత్యేక ప్రతినిధి,

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణానికి రూ.4 కోట్ల సంస్థల సామాజిక బాధ్యత నిధులతో చేపట్టనున్న పనులకు ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్, సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంస్థలు ముందుకు రావ డం అభినందనీయమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పాఠశాల అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధుల మార్గదర్శకత్వం, స్థానిక నాయకుల కృషి ఫలితంగానే ఈ పాఠశాల పునర్నిర్మాణానికి నిధులు సమకూరాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు కల్పించేలా ఈ నిర్మాణం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇదే తరహాలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూడా మరిన్ని సంస్థలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మదీనాగూడ పాఠశాలలో పదో తరగతి వరకు బోధన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, కృష్ణ ఎద్దుల, వాసు, ఇందర్, పూజా, సుబ్బారావు, సురేష్ బాబు, అరుణ, శ్రీనివాస్, జితేందర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, విజయేందర్, పద్మ, వినయ, బిందు, శ్రీనివాస్ యాదవ్, మనోజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీశైలం కురుమ, పార్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# దమ్మపేట చిరు వ్యాపారులను తొలగించవద్దు

-ఎమ్మెల్యేకు సీఐటీయూ వినతి

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 16

జూన్ 16: దమ్మపేట సెంటర్ ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించకుండా వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ, దమ్మపేట సెంటర్‌లోని దుకాణాల యజమానులు డ్రైనేజీ పూడికతీత పనులను స్వయంగా కార్మికులను నియమించుకొని



చేపడుతూ గ్రామపంచాయతీకి సహకరిస్తున్నారని తెలిపారు. చిరు వ్యాపారులు తక్కువ పెట్టుబడితో వ్యాపారాలు నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. అయితే గ్రామపంచాయతీ అధికారులు ఫుట్‌పాత్ వ్యాపారులను తొలగించి వేరే ప్రాంతానికి తరలిస్తామని, నాలుగు రోజుల్లోగా దుకాణాలను ఖాళీ చేయాలని ఆదేశించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అక్కడే వ్యాపారాలు నిర్వహిస్తున్న ఫుట్‌పాత్ కార్మికులను బలవంతంగా ఖాళీ చేయించకుండా ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, పుల్లారావు, యుగంధర్, సుమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ , ఎమ్మెల్యేగా మెచ్చా అవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు





తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 16

నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో మెచ్చా ఆయురారోగ్యాలతో ఉండాలని.. రాష్ట్రానికి కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కావాలని బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలుదెలియజేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్,బ్రెడ్ లు అందజేశారు. ఈ కార్య( కమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల ,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్య క్షులు గాజుబోయిన యేసు బాబు,దారా యుగంధర్, జలగం వాసు, తుమ్మల లక్ష్మణ్ రావు, సోయ్యం రాజ బాబు,విష్ణు, నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు రావుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు దారా రాము,ఉయ్యాల లక్ష్మీ నారాయణ, రూపా రాంబాబు ,బుడే,అబ్దుల్ జిన్నా,మాజీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు,ఉద్యమ నాయకులు గాజుబోయిన శ్రీను(ఆటో ),వల్లేపు నాగేశ్వర రావు, ఎస్సీసెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు ధర్మ,శ్రీరాముల చక్రధర్ రావు,పాశ్యం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, కోర్స వెంకటేశ్వరరావు, వెలుగోటి మహేష్ మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, కాకా ప్రసాద్, పండు, గాజుబోయిన రాజేష్, కౌలూరి నాగయ్య, కార్తీక్ ,సాయి, సురేష్తదితరులు ఉన్నారు.

# మునిసిపాలిటీలో అవకతవకలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**-ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16

జగిత్యాల మున్సిపాలిటీ కొత్త కౌన్సిల్ ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటి సారీగా ఎజెండాలో ఆదాయ, వ్యయాలకు సంబందించిన వివరాలు మార్చి, ఏప్రిల్ నెలలకు సంబందించినవి మాత్రమే ఇవ్వడం జరిగింది. కాని, ఫిబ్రవరి నెల ఆదాయ, వ్యయాలు ఇవ్వలేదు. ప్రజలకు తెలియ చేయాల్సిన అవసరం అధికారులకు ఉన్నది కావున పిబ్రవరి ఆదాయ, వ్యయాల వివరాలు నోటీస్ బోర్డు పైన పెట్టాలని ప్రజలందరికి సమాచారాన్ని తెలియపరిచి పారదర్శక పాలన అందించాలి. ఇచ్చిన ఆదాయ, వ్యయాలను పరిశీలించినట్లయితే సానిటేషన్ విభాగంలో పిబ్రవరి కాకుండా మార్చి, ఏప్రిల్ డీజిల్ వ్యయాలను పరిశీలిస్తే ప్రతి నెల కొంత మేర పెంచి చూపుతున్నారు.గతంలో కూడా డీజిల్ కుంబకోణం పెద్ద ఎత్తున జరిగినప్పుడు ఎన్నోసార్లు కాంప్లైంట్ చేయడం జరిగింది.జగిత్యాల మున్సిపాలిటీ గతంలో



ఎన్నడూ లేని విధంగా గ్రీన్ బడ్జెట్ కింద హరితహారం కొసం లేబర్స్ ను మెప్మా ద్వారా నియామకం చేపటు ట కు కౌన్సిల్ తీర్మాణం తీసుకున్నట్లు సమాచారం. లేబర్ నియమాకాల కొరకు 21.70 లక్షలు, ర్చువుతుందని చూపారు. కాని ఎంత మందిని,ఎంత జీతం అనేది ఇందులో పొందుపర్చలేదు. నలుగురు డ్రైవర్లు, ముగ్గురు లేబర్లను 9 మాసాలకు గాను,13.50 లక్షలు గా చూపారు.ఇక్కడ పూర్తి వివరాలు ఇవ్వలేదు.వీరి నియామకాలు కూడ టౌన్ లెవల్ ఫెడరేషన్ ద్వారా చేయనున్నట్లు ఎజెండాలో పొందు పరిచినట్లు మా దృష్టికి వచ్చింది,కాని దీనివల్ల మున్సిపల్ నిదులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.ఎందుకంటే గతంలో టిఎల్ఎఫ్ ద్వారా నిర్వహిస్తున్న సానిటీషన్ లేబర్ల నియామకాలకు సంబందించి గత కౌన్సిల్లో ప్రతిసారి చైర్మన్ కొత్తగా వచ్చిన సందర్భంలో డబ్బులు తీసుకొని లేబర్ నియామకం చేయడం,కౌన్సిల్ దృష్టికి లేకుండా,కలెక్టర్ అనుమతి లేకుండా గతంలో లేబర్ నియామకం చేపట్టిన ప్రతి సందర్భంలో పేర్లతో సహ కలెక్టర్ ముందు ఉంచడం జరిగింది.ఇప్పుడు తాత్కాలిక నియామకాల గురించి మాకు తెలియదని సమాధాన మిచ్చారు.గతంలో టిఎల్ఎఫ్ వారికి తెలియకుండా, వారి అనుమతి లేకుండా కొత్త లేబర్లను నియమించు కున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. డబ్బులు తీసుకొని నియామకం చేసే ఆవకాశం ఉంది. కాబట్టి గత 10 సంవత్సరాల నుండి టెండర్ పెట్టి నియామాకాలు జరిపి లేబర్లతో పని చేయించుకున్నట్లు,ఇప్పుడు కూడ జిఎస్టి లేకుండా టెండర్ పెట్టినట్లయితే నిధుల దుర్వినియోగం లేకుండా పారదర్శకంగా ఉంటుంది.లాస్ట్ టైమ్ 30 శాతం తక్కువకు పోవడంతో మున్సిపల్ కు ఆదాయం మిగిలింది.కావున టెండర్ ద్వారా పారదర్శక ప్రక్రియను చేపట్టి ప్రజాదనం దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు.

# పాఠశాలలు ప్రారంభమైన ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ పాఠశాల భవనం

**-అరకురా పనులతో పాఠశాల భవనం ముందు మట్టి పోయకుండా నీటి సౌకర్యం లేకుండా ప్రారంభానికి సిద్ధం చేసిన కాంట్రాక్టర్లు**

**-పాఠశాల భవనం అవకతవకలపై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు**

మాడుగుల పల్లి//నల్గొండ//జూన్ 16:(తెలంగాణ పత్రిక):-

విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా ఆ స్కూలు మాత్రం తరగతి గదులు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదు విద్యా



సంవత్సరం ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్న ఇంకా తరగతి గదులు విద్యాశాఖ అధికారులు ప్రారంభించలేదు పాఠశాలను ప్రారంభించక పోవడంతో విద్యార్థుల భావితవ్యం అగమ్య గోశరంగా మారింది. అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాఠశాలల ప్రారంభించి విద్యార్థులకు తరగతి గదులను అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. పాఠశాల భవనం బిల్డింగ్ కట్టిన సదరు కాంట్రాక్టర్ స్కూల్ ముందల మట్టి పోయకుండా అరకొర పనులతో వాటర్ ట్యాంక్ సరిగ్గా లేకపోవడం ముందర మట్టిపోయకపోవడంతో అధికారుల దృష్టికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. పాఠశాల భవనం ముందు గుంతలాగా ఉండడంతో పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉందని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పీఆర్కే ఆసుపత్రిలో చికిత్సా వైఫల్యమా..? 21 ఏళ్ల గాయత్రి మృతితో కలకలం

**-21 ఏళ్ల గాయత్రి మృతితో చందానగర్లో ఉద్రిక్తత ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**-స్టంట్ విజయవంతమైందన్నారు... కొద్ది గంటల్లోనే మహిళ మృతి!**

**-చికిత్స పేరుతో ప్రాణాలు బలి..? పీఆర్కే ఆసుపత్రిపై తీవ్ర ఆరోపణలు**

**-పీఆర్కే ఆసుపత్రిలో వైద్య నిర్లక్ష్యమా..? నిజాలు దాచిపెట్టారా..?**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 16,(తెలంగాణ పత్రిక) ప్రత్యేక ప్రతినిధి,





చందానగర్లోని పీఆర్కే ఆసుపత్రిలో 21 ఏళ్ల యువతి గాయత్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది.ఆపరేషన్ విజయవంతమైంది.. ఎలాంటి ప్రమాదం లేదు,అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన వైద్యులే, కొద్ది గంటల్లో యువతి మరణించిన విషయాన్ని చెప్పకుండా గంటల తరబడి దాచిపెట్టారనే ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న గాయత్రిని జూన్ 11న కుటుంబ సభ్యులు పీఆర్కే ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం గుండెకు స్టంట్ వేయడం తప్పనిసరి అని వైద్యులు సూచించారు. ప్రాణాలను కాపాడాలనే ఆందోళనతో కుటుంబ సభ్యులు వెంటనే అంగీకరించారు. దీంతో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో స్టంట్ ప్రక్రియ చేపట్టారు. ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు వచ్చిన వైద్యులు స్టంట్ విజయవంతంగా పూర్తయింది.. ఎలాంటి ఆందోళన అవసరం లేదు, అంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే ఆ భరోసా మాటలు గంటలు కూడా గడవక ముందే ప్రశ్నార్థకంగా మారాయి. ఐసీయూకు తరలించిన కొద్ది సేపటికే గాయత్రికి నోటి ద్వారా తీవ్ర రక్తస్రావం జరిగినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీంతో వైద్యులు హడావుడిగా మళ్లీ ఆపరేషన్ థియేటర్కు తరలించారు. ఈ పరిణామంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అసలు ఏమి జరిగిందని పలుమార్లు ప్రశ్నించినా వైద్యులు గానీ, ఆసుపత్రి యాజమాన్యం గానీ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. మా కూతురు బతికే ఉందా... చనిపోయిందా...? చెప్పలేదు, గంటల తరబడి ఆసుపత్రి సిబ్బంది తమను అయోమయంలో ఉంచారని, గాయత్రి పరిస్థితిపై స్పష్టత ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు ఒక ప్రజాప్రతినిధి జోక్యంతో ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడిన తర్వాతే గాయత్రి మృతి చెందిన విషయాన్ని అంగీకరించారని వారు ఆరోపిస్తున్నారు. ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని చెప్పి, తర్వాత ఏమి జరిగిందో చెప్పకుండా మమ్మల్ని మోసం చేశారు. మా కూతురు ప్రాణాలు పోయిన తర్వాత కూడా నిజం చెప్పడానికి వెనుకాడారు, అంటూ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. వైద్య నిర్లక్ష్యమా..? లేక నిజాలు దాచే ప్రయత్నమా..? స్టంట్ విజయవంతమైందని చెప్పిన తర్వాత కొద్ది గంటల్లోనే యువతి మృతి చెందడం, రక్తస్రావానికి గల కారణాలపై స్పష్టత లేకపోవడం, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంలో ఆలస్యం జరగడం వంటి అంశాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. వైద్యపరమైన చిక్కులు తలెత్తాయా..?, ఆపరేషన్ అనంతర పర్యవేక్షణలో లోపాలున్నాయా..?, అత్యవసర పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోలేకపోయారా..?, లేదా జరిగిన విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నం జరిగిందా..?, అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఆసుపత్రి ఎదుట బంధువుల ఆగ్రహావేశం గాయత్రి మృతి వార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని ఆందోళన చేపట్టారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పూర్తి విచారణ జరిపి నిజాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఎదుట న్యాయం కోసం నినాదాలు మార్మోగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల భారీ బందోబస్తు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చందానగర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి పరిసరాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ప్రజలు కోరుతున్న ప్రశ్నలు స్టంట్ విజయవంతమైతే గాయత్రి ఎలా మృతి చెందింది?, నోటి ద్వారా రక్తస్రావానికి కారణమేంటి?, కుటుంబ సభ్యులకు వెంటనే సమాచారం ఎందుకు ఇవ్వలేదు?, మరణించిన విషయాన్ని గంటల పాటు ఎందుకు గోప్యంగా ఉంచారు?, ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం ఎందుకు మౌనం పాటిస్తోంది?..

# ఇల్లంతకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనులు చివరి దశకు

ఇల్లంతకుంట జూన్ 16, తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనులు దాదాపుగా పూర్తయ్యాయని తహసీల్దార్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రహీంఖాన్పేట, దాచారం, అనంతగిరి, పెద్దలింగాపూర్ కేంద్రాల పనులు రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని



# పేద విద్యార్థులకు అండగా ఎన్ఆర్ఐ



ముధోల్:16జూన్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన ఎన్ఆర్ఐ ఆకుల నవ్య శ్రీ గౌడ్ ప్రతి ఏటా పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం అండగా నిలుస్తుంది. సీనియర్ జర్నలిస్ట్ ఆకుల తిరుపతి గౌడ్ -సరస్వతీల కుమార్తె నవ్య శ్రీ గౌడ్ (ఎన్ఆర్ఐ అమెరికాలో ఉద్యోగం) చేస్తుంది. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థులు ఠాగూర్ నవ్యశ్రీ, వరుణ్ తేజ్ గౌడ్ ల విద్యా సంవత్సర ఫీజు రూ.32400 పాఠశాల కమిటీ సభ్యులకు మంగళవారం చెల్లించి దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యాదానమే మహాదానంగా భావించి పేద విద్యార్థులను గుర్తించి ఫీజును చెల్లించడం జరిగిందని నవ్యశ్రీ గౌడ్ చరవాణి ద్వారా తెలియజేశారు.అమ్మమ్మ ముష్కం వినోద,తాతయ్య ఆకుల సత్యనారాయణ గౌడ్ జ్ఞాపకార్థంగా ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహా యం అందజేయడం జరిగిందన్నా రు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ నవ్య శ్రీ గౌడ్, తల్లిదండ్రులకు పాఠశాల కమిటీ సభ్యులు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, కమిటీ సభ్యులు పతంగి కిషన్, నరేష్ దర్బార్, దత్తుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వధువు కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 16.

పోతంగల్ మండల కేంద్రానికి చెందిన షేక్ మౌలా పాషా కుమార్తె (వధువు )వివాహం కొరకు వారి కుటుంబానికి జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మార్కెల్ ప్రకాష్ పటేల్ నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ....సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రజలకు సహాయం చేయడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వధువు తల్లిదండ్రులు షేక్ మౌలా పాషా కుటుంబ సభ్యులు నిత్యవసర సరుకులు అందజేసిన ప్రకాష్ పటేల్ కు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, వార్డు మెంబర్ సంతు పటేల్, మార్కెలే డిగంబర్ పటేల్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఓమన్నా పటేల్, గోవురి రమేష్, దేగ్లూర్ నగేష్, కొట్టాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామానికి చెందిన ముత్తిగళ్ళ రామచంద్రం




-మెదక్ జిల్లా చిన్నశంకరంపేట జూన్ 16 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

చిన్న శంకరం పేట : బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తించిన లైయన్స్ ఇండియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సరస్వ తిఆడిటరియం లోజరిగి నబహుజన ఆత్మీయ సదస్సు కార్యక్రమ ంలో చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామానికి చెందిన ముత్తిగల రామ చంద్రం టీఎన్జీవో అధ్యక్షులు డాక్టర్ ఆకుల రమేష్ కృష్ణ గోవర్ధన్ సామ్రాట్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన సేవలను గుర్తించిన లైన్స్ ఇండియన్ ఈ అవార్డు తనకిచ్చి మరింత భారం పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కాడిగళ్ల మల్లేశం, కర్నే సాయిలు, తదితరులున్నారు.

# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జూన్ 16 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి పాఠశాల ఎంపీపీ ఎస్ నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం నుండి 1 వ తరగతిపా ఠశాలలో చేర్చుకున్న 12 మంది విద్యార్థులకుఅక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, పాఠశాల హెచ్ఎం వి. గాలయ్య, ఉపాధ్యాయులు కే. రమేష్, యం. కవిత, అంగన్వాడీ టీచర్స్ వసంత, స్వప్న, పాఠశాల చైర్మన్ తుమ్మల రాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జూన్ 16 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

చిన్న శంకరంపేట కేంద్రంతో పాటు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందించినట్లు మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకుపాఠ్యపుస్తకాలు అందించారు. పాఠశాలల పునర్ ప్రారంభం కావడంతో పాఠశాలల్లో చెత్తాచెదారాన్ని తొలగించి తరగతి గదిలలో పరిశుభ్రత ఉండేటట్లు, కిచెన్ షెడ్ లో పరిశుభ్రత, ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు మండలంలోని 56 పాఠశాలలకు 18, వేల పాఠ్య పుస్తకాలు రాగా అన్ని పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎఫ్ ఆర్ ఎస్ ఉదయం సాయంత్రం పాటించాలని తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఈ ఏడు పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు పొందేటట్లు ఉపాధ్యాయులు చూడాలని తెలిపారు.

# జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16



జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. గ్రామ, వార్డు సభల ద్వారా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమం, మాదకద్రవ్యాల నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో 85,616 మంది రైతుల నుంచి 5.19 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 1,238 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. రానున్న ఖరీఫ్‌లో 2 లక్షల ఎకరాల్లో సన్నబియ్యం సాగుకు అవగాహన కల్పిస్తున్నారు. విద్య, మహిళా భద్రత, స్వయం సహాయక సంఘాలు, హరితహారం కార్యక్రమాల అమలులో కూడా పురోగతి సాధించినట్లు కలెక్టర్ తెలిపారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ

**-విజిలెన్స్ అధికారి షేక్ హైమద్ జియా**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 16.



కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను అకస్మాత్తుగా విజిలెన్స్ అధికారి షేక్ హైమద్ జియా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శిస్తూ తరగతి గదులను డార్మెంటరీలు వంటగదిని మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయునీతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి పాఠశాల ప్రవేశాలను తరగతి వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలోని మౌలిక వసతులను కల్పిస్తూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఖాలీక్ వార్డెన్ ఆయాజ్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**-ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి:**
**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)



గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది, ఓపి విభాగం, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, విభాగాలు, పలు వార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణా జరగకూడదన్నారు. నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసిల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి చర్యలు చేపట్టాలి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 16, తెలంగాణ పత్రిక



అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్‌లో విద్యారంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరై విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను వెంటనే పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అలాగే జిల్లాలో రెగ్యులర్ డీఈఓ, ఎంఈఓలను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు వంటి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న నేపథ్యంలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని సమావేశం అభిప్రాయపడింది. అధిక ఒత్తిడితో విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం పట్ల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కార్యాచరణతో పోరాడాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్, పీడీఎస్‌యూ, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జీహెచ్ఎం మోతీలాల్, ఎస్టీయూ సదానందం, లక్ష్మణ్, టీపీటీఎఫ్ భూపాల్ రెడ్డి, తిరుపతి, ఎస్సీ ఎస్టీయూఎస్ అజయ్ కుమార్, టీఏఫ్ హజ్ నాయక్, పీడీఎస్‌యూ రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల ఆదిత్య, విద్యార్థి సంఘ నాయకులు రాజు, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేమిడి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం టాపర్లకు నగదు ప్రోత్సాహం





**-పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం**

ఆత్మకూరు, జూన్ 16: (తెలంగాణ పత్రిక):

విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తేనే వారు ఉన్నత లక్ష్యాలను చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పలువురు వక్తలు పేర్కొన్నారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో మంగళ వారం రేమిడి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతి టాపర్లకు నగదు బహుమతులు, ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనిత టాపర్లకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. విద్యార్థినులు సాధించిన విజయాలు పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేమిడి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు విద్యారంగానికి అందిస్తున్న సేవలను కొనియాడిన పలువురు, గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత రేమిడి మల్లారెడ్డి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి రూ. 5,000 నగదు బహుమతి, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి రూ. 3,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. నగదు బహుమతులు అందుకున్న విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ విజయాలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నిర్మలాకుమారి మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో విద్యకు ప్రాధాన్యత పెంచేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం టాపర్ విద్యార్థినులు తమ విజయానుభవాలను పంచుకున్నారు. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని పేర్కొన్నారు.

# సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేదలకు అందని బ్లడ్ బ్యాంక్ సేవలు

**-సీపీఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ డిమాండ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 16, తెలంగాణ పత్రిక




సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేద ప్రజలకు బ్లడ్ బ్యాంక్ సేవలు సక్రమంగా అందడం లేదని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ ఆరోపించారు. స్థానిక పట్టణ కార్మిక భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రస్తుతం ఉపయోగకరంగా లేకుండా పోయాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు, ఇతర వ్యక్తి రక్తదానం చేస్తేనే రక్తం ఇస్తామని నిబంధనలు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాకుండా రక్తం అందుబాటులో ఉన్నప్పటికీ ఫ్రెష్ బ్లడ్ లేదని, ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులకు వెళ్లాలని సూచించడం వల్ల రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. పేద ప్రజలకు అత్యవసర సమయంలో ప్రాణాధారమైన రక్త సేవలు సులభంగా అందేలా జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు శ్రీరాముల రమేష్ చంద్ర, అలువాల లక్ష్మణ్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

-బిఎల్ఎ ల శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 16






మునుగోడు నియోజకవర్గంలో ఓటు విలువ పెరిగిందని, ఇతర ప్రాంతాలలో ఓటు ఉన్నప్పటికీ మునుగోడు లోనే ఓటు ఉంచుకోవాలనే ఒక బ్రాండ్ క్రియేట్ అయిందని, అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆ ఓటు హక్కు ఉండేలా క్షేత్రస్థాయిలో బిఎల్ఎలు సీరియస్ గా పని చేయాలని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఈనెల 25 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించే ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్.ప్రక్రియపై జరిగిన మునుగోడు నియోజకవర్గ వ్యాప్త బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఏ ) ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చేయాల్సిన పనులపై పిసిసి సర్ ప్రక్రియపై నియమించిన మాస్టర్ ట్రైనర్ నుమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు, మ్యాపింగ్ అయిన ఓటర్లు, అన్ మ్యాపింగ్ అయిన ఓటర్లు ఓటు తొలగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే వారికి సూచనలు, ఇతర ప్రాంతాల్లో ఓటు ఉండి ఇక్కడ ఓటు ఉన్నప్పటికీ వారి విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చర్చించారు. ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియలో పలు అంశాలపై సందేహాలను బిఎల్ఎలు మాస్టర్ ట్రైనర్ నూమన్ ని అడుగగా అడిగిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, అధ్యక్షత వహించగా, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వన్ మ్యాపింగ్ ఓట్లతో కలుపుకొని మార్పులు చేర్పులు తప్పులు ఉన్న ఓటర్ల సంఖ్య 91 వేల వరకు ఉన్నదని దీనిని బిఎల్ఎలు సీరియస్ గా తీసుకొని ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకుండా పనిచేయాలన్నారు ఎ ఐ సి సి కోఆర్డినేటర్ రుద్ర సంతోష్. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఎల్ ఏ లతోపాటు మున్సిపాలిటీల చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# ఎరువుల దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ చేసిన...కే జగదీశ్వర్ రెడ్డి

మాడ్గులపల్లి//నల్గొండ//జూన్ 16:(తెలంగాణ పత్రిక):-





మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామ పరిధిలోని ఎరువుల దుకాణాలను మంగళవారం నాడు మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు కె. జగదీష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాంలోని ఎరువుల స్టాక్ ను అమ్మిన ఎరువుల బిల్లులు, స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ మెషిన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మండలంలో డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, యూరియా మరియు ఇతర ఎరువులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఎవరైనా ఎరువులను అధిక ధరలకు అమ్మిన బ్లాక్ మార్కెట్ చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలియజేశారు. అదే విధంగా కన్నెకల్ రెవిన్యూ పరిధిలోని సర్పంచులకు మరియు రైతులకు యూరియా బుకింగ్ యాప్ మీద అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు, ధర్మపురం సర్పంచ్ కొత్త దశరథ, మండల వ్యవసాయ అధికారి శివరాం కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణికులు పరేషాన్







-ఫిర్యాదులు చేసిన పర్యవేక్షణకు శ్రీకారం చేపట్టని డిపో మేనేజర్లు

-పత్తాలేని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు బస్సుల నిలిపివేతలు

-బస్సుల కోసం బస్టాండ్ కు, రోడ్లపైకి పరిగెత్తలేక పరేషాన్ అవుతున్న ప్రయాణికులు

-బస్టాండ్ లోనే బస్సులు ఆపాలని, డ్రైవర్లకు పక్కా సమాచారం జారీ చేయని బస్సు డిపో మేనేజర్లు

-నిద్రావస్థలో ఆర్టీసీ ఉన్నతాధికారులు

గూడూరు మండల ప్రతినిధి:- జూన్16.

(తెలంగాణ పత్రిక:-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమి చేయకుండానే, బస్టాండ్ ఆవరణ లో సీసీ పనులకు శ్రీకారం చుట్టిన కాంట్రాక్టర్లు, చోద్యం చూస్తున్న ఆర్టీసీ ఉన్నతాధికారులు. అంతే కాకుండా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం లోనికి అడపా తడపా బస్సులు వస్తూ.. భారీ సంఖ్యలో బస్టాండ్ ను ఆనుకుని ఉన్న 365 జాతీయ రహదారి పైనే నిలిపివేయడంతో, బస్టాండ్ నుండి జాతీయ రహదారి పైకి, అలాగే జాతీయ రహదారి పైనుండి బస్సుల కోసం బస్టాండుకు పరుగులు పెడుతున్న ప్రయాణికులు. ఈ చర్యతో 365 జాతీయ రహదారిపై యాక్సిడెంట్ లకు ఆస్కారం ఉన్నా!, ఎలాంటి పట్టింపు లేకుండా? ఆర్టీసీ డ్రైవర్లు ఈ జాతీయ రహదారిపై ఆపడం లోనే వారి నిర్లక్ష్యానికి నిదర్శనం కళ్ళకు కట్టినట్టుగా కనబడు తుంది. ఈ చర్యలపై ఆర్టీసీ నర్సంపేట, మహబూబాబాద్ బస్ డిపో మేనేజర్ లు, మామిడాల సరస్వతి, వి. కళ్యాణీల కు ఫిర్యాదు చేసినా! పట్టి పట్టనట్లుగా ఇంతవరకు చర్యలు చేపట్టక పోవడంపై వీరిరువుల నిర్లక్ష్య ధోరణికి నిలువుటద్దం పడుతుంది. ఇప్పటికైనా తాచ్చారం చేయకుండా ప్రయాణికులకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి, ఈ గందరగోళ పరిస్థితిని నీవృతి చేయాలని, దీనిపై అవసరమైతే నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయకులు చొరవ చూపి, ఈ సమస్యను పరిష్కరించాలని మేధావులు, రాజకీయ విశ్లేషకులు, విద్యావేత్తలు, ప్రయాణికులు, గూడూరు మండల ప్రజలు, తదితరులు కోరుచున్నారు.

# ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదం

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.

(తెలంగాణ పత్రిక) జూన్ 16



ఖేలో ఇండియా జగిత్యాల సెంటర్ నుండి అండర్ 15 స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన అండర్ 14 బాలుర 35 కేజీల విభాగంలో చింత గుణ తేజ్ కాంస్య పతకం, అండర్ 15 బాలికల 40-43 కేజీల విభాగంలో కట్ట వాసవి రజత పతకం గెలుచుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ విజేతలను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని, క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతీ రోజు క్రీడల్లో సాధన చేస్తే శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఒత్తిడి తట్టుకునే శక్తి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా కోచ్ నల్ల నవీన్ ను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డివైఎస్ఓ కోరుకంటి రవికుమార్, జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు పాదం మహేందర్, గువ్వ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తీట్ల అరుణ్ విజేతల తల్లిదండ్రులు గంగాధర్ చింత, కట్ట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఉజ్వల పథకం లబ్ధిదారులను కలిసిన ఎంపీ అరవింద్

-పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బోగ శ్రావణి.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16

జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడ 37వ వార్డులో ఉజ్వల పథకం లబ్ధిదారురాలు పుల్ల మౌనిక రమేష్ ని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురితో కలిసి బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి.ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం మహిళల ఆరోగ్య రక్షణ కొరకు చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇటువంటి పథకాన్ని తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు,స్థానిక వార్డు కౌన్సిలర్ కొక్కు అనిత గంగాధర్,జిల్లా పట్టణ పదాధికారులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 24న కోడెల పంపిణీ

-100 జతల కోడెలను రైతులకు అందజేయనున్న పశుసంవర్ధక శాఖ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 16, తెలంగాణ పత్రిక

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీన వేములవాడ తిప్పాపూర్‌లోని గోశాలలో కోడెల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తిప్పాపూర్ గోశాలలో అందుబాటులో ఉన్న 100 జతల కోడెలను బుధవారం రైతులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 1.5 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి కలిగిన సన్నకారు, చిన్నకారు రైతులు కోడెల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలతో ://rajannasircilla.telangana.gov.in/ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 21వ తేదీ వరకు గడువు ఉందని వెల్లడించారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రైతులు సంబంధిత పత్రాలతో ఈ నెల 24వ తేదీన ఉదయం 8 గంటలలోగా వేములవాడ తిప్పాపూర్ గోశాలకు చేరుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ చేసిన కోడెలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ద్వారా కోడెల వివరాలను నమోదు చేయడం వల్ల వాటి సంరక్షణను భవిష్యత్తులో పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కోడెలను పక్కదారి పట్టించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి హెచ్చరించారు.గతంలో కోడెలను పొందిన రైతులు లేదా వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

-దిలావర్ పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 తెలంగాణ పత్రిక

దిలావార్ పూర్ మండలం ఒడ్డెపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని లోలం గ్రామంలో రూ. 40 లక్షలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దిలావార్ పూర్ మండల కేంద్రంలో రూ. 40 లక్షలతో నాలుగు ఎస్ హెచ్ జి ( వివో ) భవనాల నిర్మాణానికి, రూ. 40 లక్షలతో నాలుగు ఎస్ హెచ్ జి ( వివో ) వర్క్ షెడ్ ల నిర్మాణానికి, రూ. 36 లక్షలతో మూడు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి , కేజీబీవీ అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనువాడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 16, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా మనువాడ గ్రామంలో ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి, సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఇలాంటి వైద్య సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. శిబిరానికి సహకరించిన ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందికి, పాల్గొన్న గ్రామ ప్రజలకు సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కరెంటు స్తంభానికి ద్విచక్ర వాహనం డీ

-ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 16.(తెలంగాణ పత్రిక):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పాటిమీద తండా గ్రామానికి చెందిన, ధరావత్ వీరన్న, తండ్రి బీక్య. వయసు 34 సంవత్సరాలు అను వ్యక్తి సోమవారం రోజు రాత్రి, రోజు మాదిరిగానే సుతారి పని చేయడానికి వెళ్లి, తిరిగి రాత్రి వస్తున్న క్రమంలో వారి ఇంటి మూల వద్ద గల కరెంటు స్తంభాన్ని బలంగా ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో, వీరన్న అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ధరావత్ మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, గూడూరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# నేటి నుంచి లక్ష మందికి అల్పాహారం



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)

భైంసా మండలంలోని మంగళవారం మంజీరీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఆనంద్రావు పాటిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనంద్రావు పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని, ఈ విద్యా సంవత్సరంనుంచి విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించాలని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడి, చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని అన్నారు. ఈ కఈక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి గారు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# వర్షాల వలన దెబ్బతిన్న లైన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యండి

-నిర్మల్ సర్కిల్ లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ పర్యటన
-వర్షాల వలన దెబ్బతిన్న లైన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన
-అన్ని సత్వర చర్యలు తీసుకోవాలని సీఎండీ ఆదేశాలు సందర్శించిన సీఎండీ
-అటవీ ప్రాంతాల గుండా వెళ్తున్న కడెం, పెంబి ప్రాంతాలలో 33 కేవీ ,11 కెవి కవర్డ్ కండక్టర్లను ఏర్పాటు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 16 (తెలంగాణ పత్రిక)

నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని ఆదేశం లిభద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన నిర్మల్ సర్కిల్ లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం పర్యటించారు . ముందుగా కడెం సెక్షన్ పరిధిలోని లింగాపూర్ గ్రామం , ఖానాపూర్ సెక్షన్ పరిధిలోని మాస్కాపూర్ గ్రామాలలో వర్షాల వలన దెబ్బతిన్న లైన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా వర్షాకాలం, ఈదురుగాలులు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటం వల్ల ఏర్పడే అంతరాయాలను నివారించేందుకు ముందస్తు అన్ని సత్వర చర్యలు తీసుకోవాలని సీఎండీ సూచించారు. అనంతరం 33/11 కేవీ కడెం విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఉపకేంద్రం పనితీరు, నిర్వహణ కార్యకలాపాలు, వినియోగదారులకు అందిస్తున్న విద్యు త్ సేవల నాణ్యతపై సీఎండీ తెలుసుకున్నారు . వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలను సాధ్యమైనంత వరకు తగ్గించేలా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులకు సూచించారు. కడెం, పెంబి అటవీ ప్రాంతాల గుండా వెళ్తున్న 33 కేవీ విద్యుత్ లైన్లపై కవర్డ్ కండక్టర్లను ఏర్పాటు చేయాలని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. సుదూర ప్రాంతాలలో వర్షకాలంలో అడవి ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి లైన్ ల మీద పడి విద్యుత్ అంతరాయం



ఏర్పడే అవకాశం ఉంటుంది కనుక అంతరాయాలను నివారించడానికి కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తద్వారా విద్యుత్ అంతరాయాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కడెం, పెంబి, దస్తురాబాద్ లో అన్ని 33 కెవి సబ్ స్టేషన్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . భారీ వర్షాలు , ఈదురుగాలుల సమయంలో విద్యుత్ లైన్లు తెగిపోవడం వలన విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఇలా అంతరాయాలు ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ద్వారా అందించే సౌకర్యం వలన వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఉండవని పేర్కొన్నారు . 132 కెవి కొత్త సబ్ స్టేషన్ తాళ్లపేట కు మంజూరు అయ్యిందని , నిర్మల్ 220 కెవి సబ్ స్టేషన్ నుంచి 132 కెవి ఖానాపూర్ కు వచ్చే లైన్ డబల్ సర్క్యూట్ చేస్తామని చెప్పారు . తద్వారా మూడు ప్రాంతాల గుండా విద్యుత్ సరఫరా ఏర్పాటుకు అవకాశం ఉంటుందని వివరించారు . అదేవిధంగా, విద్యుత్ లైన్లపై విధులు నిర్వహించే సమయంలో పాటించాల్సిన భద్రతా నిబంధనలపై ఓ ఢ ఎం సిబ్బందితో సీఎండీ గారు ప్రత్యేకంగా చర్చించారు. నిర్వహణ, మరమ్మత్తు పనుల సమయంలో నిర్దేశిత భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు సిబ్బంది వ్యక్తిగత రక్షణ పరికరాలు ( పి పి ఈ ) మరియు భద్రతా ఉపకరణాలను విధిగా వినియోగించాలని ఆదేశించారు. ఉద్యోగుల భద్రత సంస్థకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న సీఎండీ గారు, "భద్రతే మొదటి కర్తవ్యం" అనే స్ఫూర్తితో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రాథోడ్ సుభాష్, , డి.ఈ (ఆపరేషన్) నిర్మల్ శ్రీ డి. నాగరాజు, డి.ఈ (ఎంఆర్టీ ఢ కన్స్ట్రక్షన్) సాంకేతిక విభాగానికి చెందిన డి.ఈ శ్రీ భాస్కర్, తిలక్, ఏ.డి.ఈ (ఆపరేషన్) ఖానాపూర్ శ్ శ్రీనివాస్, అలాగే సంబంధిత సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి
# టాస్క రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహారావు

జగిత్యాల జూన్ 16 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

సీనియర్ సిటిజెన్స్ సమస్యల పరిష్కారం,సంక్షేమము కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు డిమాండ్ చేశారని ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యాలయం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ సోమవారం హైదరాబాద్ లో మెట్టు గూడ విజయపురి కాలానీలో మర్రి కృష్ణారెడ్డి హాల్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ అవగాహన రోజు సందర్బంగా జరిగిన సదస్సు విశేషాలను జిల్లా లోని సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులకు వివరించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ కోదండరాం, రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్,మాజీ ఎమ్మెల్సీ పి. సుధాకర్ రెడ్డి,ప్రొఫెసర్ మానస చెన్నప్ప,టాస్కా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, వివిధ జిల్లాల అధ్యక్షులు,జగిత్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో టాస్క రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహా రావు మాట్లాడుతూ వయోధికుల రక్షణ చట్టాన్ని పటిష్టం గా అమలు చేయాలని,పోలీస్ శాఖ చట్టం మేరకు వేధింపులపై సత్వర చర్యలు తీసుకుంటేనే చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ వయోధికుల సంరక్షణ చట్టం పటిష్టంగా అమలకు,ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం,తదితర ముఖ్య అతిథులతో పాటు జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్



కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందంలను మెమంటో లతో, పట్టు శాలువాలతో,యాదగిరి నర్సింహా స్వామి ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు. పలువురు టాస్క ట్రస్ట్ కోసం స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించారు. వయోధికుల సేవల కోసం టాస్క రాష్ట్ర శాఖకు విరాళాలు అందజేయాలని కోరారు.

# స్కూళ్ల మూసివేతలపై బీఆర్ఎస్వీ ఫైర్ ప్రభుత్వ పాఠశాలలు
## మూసివేస్తే పేద విద్యార్థులకు విద్యను దూరం చేసినట్లే: కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 16, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ పాఠశాలల మూసివేత, విలీనాల నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ద్వారా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు విద్యకు ప్రధాన ఆధారంగా ఉన్నాయని, వాటిని మూసివేస్తే వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం పాఠశాలల మూసివేతలు, విలీనాలపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హయాంలో ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. "ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావంతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం. ప్రభుత్వం తన నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి" అని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ




ముందుంటుందని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, బల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, శశి తదితరులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి హేయమైన చర్య

**-విద్యార్థుల పక్షాన పోరాడుతున్న అభిజిత్ దిపేకె పై దాడి అమానుషం...డాక్టర్ మువ్వ రామారావు**

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 16:(తెలంగాణ పత్రిక):-

నిరుద్యోగ యువత పక్షాన పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీపికే పై రాజస్థాన్లోని జైపూర్ లో దాడి చేయడం హేయమైన చర్యని ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మువ్వరామారావు మాట్లాడుతూ కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ చేస్తున్న ఉద్యమం నిరుద్యోగ యువత కోసమేనని ఎంతోమంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఇటీవల నీట్ పరీక్ష లీకై అనేక మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైందని లీకులకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా విద్యార్థులు అడిగే ప్రశ్నల కు సరైన సమాధానాలు ఇవ్వకుండా విద్యార్థుల పక్షాన పోరాడుతున్న అభిజిత్ దీప్కేపై దాడి చేయడము నిరుద్యోగ యువతను అవమాని ంచినట్లేనని అన్నారు. విద్యావంతుల వేదిక నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులు అడిగే ప్రశ్న అన్నిటికి సమాధానాలు చెప్పాలని లేనిపక్షంలో తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకుడు బీసం రామయ్య మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే ప్రతి పల్లెలో ప్రతి పట్టణాలలో ఉద్యమం మరింత తీవ్రమవుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లెక్చరర్స్ ఫోరం నాయకులు సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలను అనుచివేసే ప్రయత్నం కాకుండా




విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉండాలి తప్ప దాడి చేయడం ప్రజాస్వామ్యంలో సరైంది కాదని అన్నారు. సమావేశంలో జన వేదిక రాష్ట్ర నాయకులు జే కొండల్ రెడ్డి, కందుకూరి సుదర్శన్, విద్యావంతుల వేదిక నాయకులు డేగల వీటి, నారాయణ రెడ్డి, మౌసమ్ హుస్సేన్, సాగర్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి







**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 16

జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, భూసేకరణ శాఖల అధికారులతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్, సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,పెండింగ్ అనుమతులు, సమస్య లపై పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా భూసేకరణ పురోగతి, భూ సర్వే పనులు, వివిధ ప్యాకేజీల వారీగా పెండింగ్‌లో ఉన్న అంశాలు, కోర్టు కేసులు, అనుమతుల స్థితిగతులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమగ్రంగా చర్చించి, పనులు వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. భూ సర్వే పనులను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు సర్వేయర్లను కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూసేకరణకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు, వివిధ అనుమతుల అంశాలను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టుల అమలుకు అవసరమైన భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల పురోగతి జిల్లాలో అభివృద్ధికి కీలకమని, అందుకే ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డి ఆర్ ఓ పద్మావతి, ఆర్ డి ఓ మధు,సంబంధిత మండలాల తాసిల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, భూ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి







**-కుంగిపోయిన కల్వర్టుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి.**

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 16

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం ఆళ్ళపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఆళ్ళపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రీ-ప్రైమరీ విభాగం, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న బోధన విధానం, విద్యా కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందించేందుకు సిద్ధంగా ఉంచిన భోజనం, పాలు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను పరిశీలించారు. కేంద్రంలో కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండటాన్ని గమనించిన కలెక్టర్, హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్ద వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.గొత్తికోయలు నివసించే ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో బడిఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పిల్లల సంఖ్య, వారికి అందిస్తున్న సేవలు, పోషకాహార సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో తక్కువ మంది పిల్లలు ఉన్నప్పటికీ అధిక మొత్తంలో నిల్వలు ఉండటాన్ని గమనించి, అవసరానికి మించి ఉన్న సరుకులను సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. అలాగే కేంద్రాల్లో పిల్లల చేరికలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశీలన సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, అంగన్‌వాడీ కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయించి పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా, పోషకాహార సేవలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా ఆళ్ళపల్లి నుండి పెద్ద వెంకటాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కుంగిపోయి ఉండటాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గమనించారు. వెంటనే వాహనం దిగి కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అత్యవసరంగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆళ్లపల్లి తాసిల్దారు ఉషారాణి, ఎంఈఓ శాంతారావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించక విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న ప్రభుత్వం: భూపతి శ్రీనివాసరావు




కొత్తగూడెం, జూన్ 16 (తెలంగాణ పత్రిక):

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు భూపతి శ్రీనివాసరావు ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ డిగ్రీ, పీజీ విద్య పూర్తి చేసినప్పటికీ ఫీజు బకాయిల కారణంగా అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. దీంతో ఉన్నత విద్యను కొనసాగించడం, ఉద్యోగ అవకాశాలు పొందడంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో కరోనా, నోట్ల రద్దు వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ సుమారు రూ.19,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళు సమీపిస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని భూపతి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# సింగ్ గీతం సినిమాలో బాసర చిచ్చరపిడుగు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)

బాసరకు చెందిన బాలుడు వెండితెరపై ఒక్కసారి మెరిశాడు.ఇటీవల విడుదలైన సింగ్ గీతం సినిమాలో బాలనటుడిగా గురప్ప వినయ్ కుమార్ నటించాడు.ఒకపక్క చదువు మరోపక్క జబర్దస్త్ కామెడీ షో తో పాటు,సినిమాల వైపు ఆకర్షితడయ్యాడు.అతడి చేసిన పలు వీడియోలు నెట్టింట వైరల్ అవ్వడంతో ఈ చిచ్చర పిడుగు వినయ్ ను మండల టియుడబ్ల్యూజే ఒ ఐజెయు మీడియా అధ్యక్షుడు నర్సూరి భీమ్ రావు,వీడీసీ అధ్యక్షుడు నూకం లింగరావు,ఆలయ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి ఉమ్మాయి భీమ్ రావు,పిప్పర లక్ష్మణ్ రావు తరపున వారికి శాలువాతో సన్మానించి సినీ పరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు,అదేవిధంగా రాబోయే రోజుల్లో టాలీవుడ్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో చోటు దక్కించేందుకు నా వంతు కృషి చేస్తానని వినయ్ కుమార్ కు మీడియా తరపున ప్రత్యేకంగా భరోసా ఇచ్చాను.

# వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో పడి, పాడి గేదె మృతి



గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 16.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు రిజర్వ్ ఫారెస్ట్, గూడూరు బీట్, కంపార్ట్మెంట్ నెంబర్ 1005, పాటిమీద గుంపు గ్రామ సమీపంలో గల, గండి చెరువు ప్రాంతంలో అజ్ఞాత వ్యక్తి అమర్చిన ఉచ్చులో,మచ్చర్ల గ్రామానికి చెందిన గేదె పడిపోయి మృతి చెందింది. ఇది సుమారుగా రెండు రోజుల క్రితం మృతి చెంది ఉంటుందని గూడూరు ఎఫ్ఆర్ఓ డి. ప్రసాదరావు అన్నారు. ఈ పరిసర ప్రాంతం లో ఇంకా ఏమైనా ఉచ్చులు అమర్చి ఉంటారేమో అని గాలింపు చర్యలు చేపట్టగా, అలాంటివి ఏమి కనిపించలేదని ఎఫ్ఆర్ఓ. తెలిపారు. తదానంతరం ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా రిజర్వు ఫారెస్ట్ లో ఉచ్చులుగాని, కరెంట్ తీగలు గాని అమర్చవద్దని హెచ్చరించారు. అమర్చిన వారిపై అటవీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజాప్రతినిధులు, ప్రజలు మాకు సహకరించి ఉచ్చులు పెట్టే వారి సమాచారం తెలియజేయాలని కోరారు. మాకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, గూడూరు రిజర్వ్ ఫారెస్ట్ అధికారి డి. ప్రసాద రావు తెలియజేశారు. మృతి చెందిన పాడిగేదే ఎవరికి సంబంధించిందనే కోణంలో విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆదర్శ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

-రెండు రోజుల్లో నిధులిచ్చి సమస్య ను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)

కుంటాల మండలం లోని ఆదర్శ పాఠశాల ను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మంగళవారం పరిశీలించారు.పాఠశాల లో డ్రైనేజీ వ్యవస్థ విద్యుత్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం తో పలు సమస్యలను పాఠశాల ప్రిన్సిపల్ రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్వయానా గంట పాటు అవరణ అంతా తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించాలని సూచించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్య పరిష్కారానికి తన వంతుగా పాటుపడతానని అన్నారు. విద్యార్థులకు మరింత మెరుగైనా విద్యను అందించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి కి 48 గంటల్లో నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అనంతరం కుంటాల సర్పంచ్ గజేందర్, మాజీ ఎం. పి. పి. గజ్జరాం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి నిధులు ఇస్తానన్న ఎమ్మెల్యే కు వారు కృతజ్ఞతలు చెప్పారు... లిదౌనెల్లి లో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంటాల మండలం లోని దౌనెల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ప్రారంభించారు.గ్రామం లోని షేక్ సుగురా భాను కు చెందిన ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే ను స్వాగతించి శాలువ తో సత్కరించారు. కార్యక్రమం లో సర్పంచ్ లు, పలువురు నాయకులు పాల్గొన్నారు..

## గంజాయి సమాచారం అందిస్తే రూ.5,000 బహుమతి

-నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు
-యువత బంగారు జీవితాలను నాశనం చేస్తున్నగంజాయి మహమ్మారి
-సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యం
-డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులతో చేతులు కలపాలి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య:

సమాజానికి పట్టిన గంజాయి మహమ్మారిని నిర్మూలించేందుకు పోలీసులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు మండల పరిధిలో గంజాయి విక్రయాలు వాడకంపై సరైన సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందిస్తామని నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు ప్రకటించారు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు నేటి యువత గంజాయి అలవాటు పడి, తమ బంగారు జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు డ్రగ్స్ మరియు గంజాయి రహిత సమాజం కోసం ప్రజలంతా పోలీసులతో చేతులు కలపాలని ఆయన పిలుపునిచ్చారు సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని, నిర్భయంగా ముందుకు వచ్చి అక్రమ గంజాయి నిర్మూలనకు సహకరించాలని కోరారు.

## 11వ వార్డులో నీటి సమస్య పరిష్కరించిన చైర్ పర్సన్ బాలమణి

జూన్ 16 యాదాద్రి భువనగిరి (తెలంగాణ పత్రిక):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో ని 11వ వార్డులో నీటి సమస్య ఉన్నదని కౌన్సిలర్ జూకంటి సంపత్ తెలిపిన వెంటనే మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ స్పందించి నవజీవన్ బీడీ కంపెనీకి ఎదురుగా ఉన్న ఖాళీ బోర్ నందు కొత్త మోటర్ ఏర్పాటు చేయించి మంగళవారం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో 11 వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్, మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, జూకంటి రమేష్ మున్సిపల్ సిబ్బంది రాజు, సురేందర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కు ఆహ్వానం





-తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాధికార సమరభేరి.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 16.

భువనగిరి యాదాద్రి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాధికార సమర భేరికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు ను ఆహ్వానించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ బృందం. జూలై 5, 2026 భువనగిరి యాదాద్రి జిల్లా బస్టాండ్ ఎదురుగా రాజ్యాధికార సమర భేరికి ప్రముఖులను నాయకులను బహుజన ముఖ్య కార్యకర్తలను ఎంతోమందిని ఆహ్వానించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తమ కార్యవర్గంతో సహా తెలంగాణ బిసి ఐక్యవేదిక కేంద్ర కార్యాలయం లో బేరి రామచంద్ర యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించడం జరిగింది. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ గారిని కూడా అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆహ్వానించారు. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు సంఘ కార్యవర్గానికి కూడా ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల ఇప్పటికే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది.. లేస్తున్నదన్నారు.. బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ అందరూ తిరుగుబాటు ఎక్కడికక్కడ చేస్తున్నారు .ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న బీసీల సహకారంతో బహుజనుల జేఏసీ మద్దతుతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపించడం జరిగింది. నిరుద్యోగ యువత మహిళలు ముందుకొచ్చి కాక్రోచ్ జనత పార్టీ కూడా పెట్టడం జరుగుతున్నది. ముఖ్యంగా పేదరికంలో మగ్గుతున్న బహుజనులను ఏకం చేసి ఐకమత్యంతో బహుజనులందరూ మన ఓట్లు మనవాళ్ళకే వేసుకుని రాజ్యాధికారం సాధిద్దామని ముఖ్య ఉద్దేశంతో తీన్మార్ మల్లన్న నవీన్ ఇంకొంతమంది పెద్దల సహకారంతో పార్టీని స్థాపించడం జరిగింది.

తీన్మార్ మల్లన్న తన యొక్క కార్యవర్గం సహకారంతో ప్రతి జిల్లా ప్రతి మండలం గ్రామాలు తిరుగుతూ తెలంగాణ రాష్ట్రం గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని బహుజనులకు రాజ్యాధికారం రావాలని బిసి ముఖ్యమంత్రి కావాలని అహర్నిశలు ఉద్యమిస్తున్నారు. బహుజనులను బానిసలుగా జెండాలు మోసే కార్యకర్తలుగా ఓట్లు వేసే మిషన్లుగా ఆడుకుంటూ వాడుకుంటున్నారు. బహుజనులారా ఇప్పటికైనా మనం మేల్కొని బుద్ధి తెచ్చుకోవాలి. బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే పేదరికం పోతుంది అన్ని విధాలా న్యాయం జరుగుతుంది సామాజిక న్యాయం కోసం మనమందరం బహుజనులు చేయి చేయి కలిపి మన ఓట్లు మనం వేసుకొని రాజ్యాధికారం సాధిద్దాం మనం బహుజనులు సుమారుగా 83% ఉండి పైనున్న నాలుగు శాతం వాళ్లకు అధికారం అందిస్తున్నాం కాలం మారింది అధికారం మనది ఓట్లు మనవి సీట్లు కూడా మనవి కావాలి. ఉచిత విద్య అటకెక్కింది ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కుప్పలు తిప్పలుగా వచ్చి మనల్ని దూరం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖానాలు పనిచేయడం లేదు. ప్రైవేట్ హాస్పిటల్ లక్షలు దండుకుంటున్నారు. ఒకప్పుడు 1949 వరకు నిజాం రాజ్యంలో కూడా మనకు విద్య లేకుండా చేశారు. విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం అనేక రంగాలలో మనకు అన్యాయం జరుగుతుంది. న్యాయపోరాటమే ఏకైక మార్గం దానికి మాస్టర్ కి అధికారం అధికారం సాధించే వరకు మనం ఏకమవుదాం. బహుజనులు నిద్రపోవద్దని ఉద్దేశంతో ఈ సమరభేరి పిలవడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ అధ్యక్షులు ఆహ్వానంను మన్నించి వీలు చూసుకుని నేను కూడా వస్తానని పరోక్షంగా ఎప్పుడు తన మద్దతు మీకు ఉంటుందని బీసీలు అందరు ఏకం కావాలని ప్రత్యక్షంగా మీ పార్టీలో చేరకపోవచ్చు కానీ నూటికి నూరు శాతం నా మద్దతు ఉంటుందని తెలుపడం జరిగింది. కొంత అనుభవంతో ఉన్న ఆర్కే సాయన్న ముదిరాజ్ రాజ్యాధికార సమర భేరికి సంపూర్ణంగా పూర్తి మద్దతు తెలుపుతూ సలహాలు సూచనలు ఇస్తానని అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ కి హామీ ఇచ్చారు అదేవిధంగా బీసీ ఉద్యమంతో స్థాపన జరిగిన రాజ్యాధికార పార్టీకి మా మద్దతు ఉంటుందని సీనియర్ రిపోర్టర్ నరసింహ ముదిరాజ్, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయి బ్రాహ్మణ సంఘం నాయి రవీందర్, శంకర్, పరశు రాం, యాదవ సంఘం మరియు అన్ని సంఘాలు పరోక్ష మద్దతును ప్రకటించాయి బేరి రామచంద్ర యాదవ్ హామి ఇస్తూ పరస్పర సహకారంతో పరస్పరంగా ఉద్యమంలో సహకరించుకుందామని అడ్వకేట్ రమేష్ గారికి తెలపడం జరిగింది. ఏ పార్టీ కూడా బీసీలకు బహుజనులకు న్యాయం చేయడం లేదు ధన దాహంతో ధనస్వామ్యంగా.. భూములు వారివే మరి డబ్బు వారిదే అధికారం వారిది నిరుపేదలు మాత్రం చేతినిండా పని కడుపునిండా అన్నం లేదు. ముఖ్యంగా బడ్జెట్లో కానీ జీడీపీ దేశ సంపద 78% కేవలం కొన్ని కుటుంబాల చేతిలో చిక్కుకున్నందున పేద వాళ్లకు అన్యాయం జరుగుతుంది సామాజిక న్యాయాన్ని లక్ష్యంగా రాజాధికారం సాధిద్దామని ఇచ్చారు. ఒక ఓటు మాత్రమే సమానంగా ఉంది. అన్నింటి బహుజనులకు అన్యాయాన్ని ఓటు అనే ఆయుధంతో అధికారం సాధిద్దాం అని వికెట్ రమేష్ యాదవ్ గారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ముదిరాజ్ సంఘం నర్సింగ్ ముదిరాజ్,అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, ఉపాధ్యక్షులు పరశు రాం, కోశాధికారి బీదర్ కోట శేఖర్, చైర్మన్ రవికుమార్, వైస్ చైర్మన్ మాణిక్ ప్రభు, గౌరవ అధ్యక్షులు ముత్యాల భాస్కర్, ముఖ్య సలహాదారులు ముత్యాల జనార్దన్, దైవ పూజ దశరథ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సత్యం, సాయికుమార్, మల్లేష్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆలీండ్ బాలరాజు, సత్తిరాజు, జాయింట్ సెక్రటరీలు జగదీష్, ఆవేర్ రామచందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, సెక్రటరీలు విజయ్ కుమార్, నరసింహ, విటల్, వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ విజయభాస్కర్, అనిల్ కుమార్, పాల్వాయి రాజు, మరియు సంఘం సభ్యులు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరినారు

# ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







-పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 16 (తెలంగాణ పత్రిక):

మంగళవారం ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులను రాజీ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా లోక్ అదాలత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎసై రాజు, సిబ్బంది ఉన్నారు.

# యూరియా బుకింగ్ మొబైల్ యాప్ అమలు

**– నంగునూరు మండల వ్యవసాయ అధికారి వి. గీత**

**నంగునూరు, జూన్ 16(తెలంగాణ పత్రిక)**

రైతులకు యూరియా ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు యూరియా బుకింగ్ మొబైల్ యాప్ అమలులోకి వచ్చిందని నంగునూరు మండల వ్యవసాయ అధికారి వి.గీత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "యూరియా బుకింగ్ -- మొబైల్ యాప్" ను మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ యూరియా అక్రమాల నివారణకు సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. రైతుల భూముల వివరాలు ఆధారంగానే యూరియా బుకింగ్ విధానం అమలు అవుతుందన్నారు. రైతులు యాప్‌లో పంట వివరాలు నమోదు చేసి అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేసుకోవచ్చని చెప్పారు. పాస్‌బుక్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేసిన తరువాత ఓటీపీ ద్వారా ధృవీకరణ జరుగుతుందని చెప్పారు. రైతు భూమి విస్తీర్ణం, పంట వివరాల ఆధారంగా అవసరమైన యూరియా పరిమాణం యాప్‌లో కనిపిస్తుందని అన్నారు.



భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా విడతలుగా అందజేస్తారని చెప్పారు. రైతులు డీలర్ వద్దకు వెళ్లే ముందు తప్పనిసరిగా బుకింగ్ నంబర్ తీసుకొని వెళ్లాలని తెలిపారు. డీలర్లు బుకింగ్ నంబర్, ఆధార్ నంబర్ పరిశీలించిన తరువాతనే యూరియా ఇస్తామని తెలిపారు. బుకింగ్ చేసిన 24 గంటలలోపు యూరియా కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ విధానం ద్వారా రైతులు, ఎన్‌డీఎస్ రైతులు, కౌలు రైతులు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా పంపిణీ పూర్తిగా ఈ--పాస్ యాప్ విధానంలోనే జరుగుతుందన్నారు. యాప్ ద్వారా మండల వ్యాప్తంగా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులకు నేరుగా సమాచారం లభిస్తుందని చెప్పారు. రైతులు తమ అవసరానికి అనుగుణంగా యూరియా బుక్ చేసుకొచ్చని వివరించారు.

# బాలిక పై అత్యాచారం చేసిన నిందితున్ని శిక్షించి,బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి

**-రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్: నాంపెల్లి శంకరయ్య డిమాండ్..**

**శంకరపట్నం:జూన్16(తెలంగాణ పత్రిక)**

12 ఏళ్ల బాలికపై ఖమ్మం జిల్లాలో మహమ్మద్ గౌస్ పాషా అనే వ్యక్తి లైంగికంగా దాడి చేసి మేడ పై నుండి తోసి వేయడం అత్యంత దారుణమని రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నాంపెల్లి శంకరయ్య అన్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 లక్షలు వెంటనే అందజేసి బాలిక పేరు పై కోటి రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ బాలికపై



అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అమానుష ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించి గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న బాలిక జీవితం ఈ దారున ఘటనతో తీవ్రంగా దెబ్బతిన్నదని ఆయన మండిపడ్డారు.నిందితుడిని చట్టపరంగా కఠిన శిక్ష విధిస్తూ బాదిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ ఘటనపై సమాజంలోని ప్రతి ఒక్కరు స్పందించి బాధిత కుటుంబానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు రజక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు సాయిలు,గ్రామ ఉప సర్పంచ్ దండు రాజేష్,రజక సంఘం నాయకులు తాడిచెర్ల లక్ష్మీపతి,తదితరులు ఉన్నారు.

# సెయింట్ క్లారైట్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఘన సత్కారం

**-ఉత్తమ ఫలితాలతో మెరిసిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత**

**మేడ్చల్ జూన్ 16 (తెలంగాణ పత్రిక):-** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని బాసర గడ్డి గల సెయింట్ క్లారైట్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో విజయవంతంగా ఉత్తీర్ణులవడంతో పాఠశాల యాజమాన్యం ప్రత్యేక సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మారేపల్లి రాజకుమారి సుధాకర్, మాజీ కౌన్సిలర్ అంతోనామ ఫిలిప్స్, స్వాతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు కోమలత, మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ మరిలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన అక్షరను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అలాగే వివిధ సబ్జెక్టుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన సబ్జెక్ట్ టాపర్లకు




నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణ విజయానికి కారణమని అతిథులు కొనియాడారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని పేర్కొంది. ఇలాంటి సత్కార కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి ప్రేరణనిస్తాయని తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమనికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

# ఎకరాకు మూడు బస్తాల యూరియా ఇవ్వాలి





**-మండలానికి బాయిల్డు రైస్ మిల్ మంజూరు చేయాలి**

**-మాజీ జెడ్పిటిసి సూచనకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల**

**కామారెడ్డి , జూన్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ రైతు వేదికలో వర్చువల్ గా రైతుల సమావేశం మంగళవారం జరిగింది దోమకొండ ఈ వర్షాకాలం సీజన్లో ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల ఏరియా ఇవ్వాలని ప్రభుత్వం రెండు బస్తాలు ఇస్తుందని రైతులతో వర్చువల్ సమావేశంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం దోమకొండ రైతు వేదికలో రైతులతో వర్చువల్ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర ఉన్నతాధికారులు, కామారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి యూరియా బస్తాల పెంపు పంపిణీ సూచనపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. ప్రతి మండలానికి ఒక సొసైటీకి బాయిల్డు రైస్ మిల్ మంజూరు చేయాలని ఆ రైస్ మిల్ ద్వారా వచ్చే లాభాలు మండల రైతులందరికీ అందుతాయని రైతులు ఆర్థికంగా లాభపడతారని మాజీ జెడ్పిటిసి వర్చువల్ సమావేశంలో విలువైన సలహా ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి సలహాకు మంత్రి సానుకూలంగా స్పందించారు. దోమకొండ మండలంలో 11200 ఎకరాలలో వరి ధాన్యం పండుతుందని,7560 మంది రైతులు ఉన్నారని మాజీ జెడ్పిటిసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షాలు ఉంటాయని రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. కామారెడ్డి డివిజనల్ వ్యవసాయ అధికారిని అపర్ణ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం బయో ఇన్పుట్ ఉత్పత్తిపై అవగాహన కల్పించారు. దోమకొండ సొసైటీ చైర్మన్ నాగరాజు రెడ్డి, సొసైటీ సీఈఓ బాల్రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డిఅసిస్టెంట్ వ్యవసాయ అధికారి విస్తీర్ణ అధికారి కృష్ణారెడ్డి, పున్న లక్ష్మణ్ శంకర్ రెడ్డి,మల్లేష్ యాదవ్,రైతులు వ్యవసాయ సొసైటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ , మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం



**నంగునూరు, జూన్ 16(తెలంగాణ పత్రిక):**

పూసల కులాన్ని జీవో నెంబర్ 10 ద్వారా డీ ఎన్టీ(డీ నోటిఫైడ్ ట్రైబల్) జాబితాలో చేర్చినందుకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పూసల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి పూసల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్లుగా పూసల కులాన్ని డీఎన్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించడమే కాక అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం పూసల కులాన్ని డీఎన్టీ జాబితాలో చేరుస్తూ జీవో నెంబర్ 10 జారీ చేసిందన్నారు. ఇందుకు కృషి చేసిన పూసల కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నంగునూరు పూసల సంఘం అధ్యక్షులు తుపాకుల దుర్గేషశీ, సంఘ సభ్యులు మద్దెబోయిన శ్రీనివాస్ , గుంటుపల్లి సత్తయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, గుంటుపల్లి మల్లేశం, గుంటుపల్లి ఎల్లదాసు, తుపాకుల బాలనాగులు, తుపాకుల శ్రీను, గుంటుపల్లి వెంకన్న, రాందాసు, గుంటుపల్లి పవన్, నవీన్, సాయిరాం, మధు పాల్గొన్నారు.

# న్యాయం కోరిన నాయకుడిపై దాడి దారుణం -- టీఎంహెచ్‌డీ ఆగ్రహం!

**-ప్రజల ప్రశ్నలకు జవాబు చెప్పలేక దాడుల రాజకీయమా!**

**-డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ డిమాండ్**



**ఆళ్లపల్లి// తెలంగాణ పత్రిక ప్రతినిధి// జూన్ 16**

జైపూర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న కాక్రో జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజిత్ దీప్కేపై జరిగిన దాడిని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు, నిరసన తెలిపే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీల కారణంగా జీవితాలు నాశనమైన లక్షలాది మంది విద్యార్థుల తరపున న్యాయబద్ధంగా పోరాడుతున్న అభిజిత్ దీప్కేపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై దాడులు, భిన్నాభిప్రాయాలను అణచివేసే ప్రయత్నాలు దేశాన్ని ప్రమాదకర పరిస్థితుల వైపు నెడతాయని ఆయన హెచ్చరించారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు పాల్పడే ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేవని, దేశంలో మార్పు కోసం జరుగుతున్న న్యాయమైన పోరాటాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరూ ఐక్యంగా అండగా నిలవాలని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న పిలుపునిచ్చారు.

# నార్సింగి గ్రామానికి రూ.10 లక్షలు

- సీసీ రోడ్డు కోసం నిధులు మంజూరు
- ఎంపీ రఘునందన్ రావును కలిసిన గ్రామ ప్రముఖులు



పాపన్నపేట, జూన్ 16: (తెలంగాణ పత్రిక): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నార్సింగి గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరమని ప్రతినిధులు కోరగా, ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందిస్తూ రూ.10 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నార్సింగి గ్రామ ప్రజల తరఫున ఎంపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇదే విధంగా అండగా నిలవాలని కోరగా, అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి గ్రామ సర్పంచ్ దారబోయిన మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్ కుమార్, మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గుమ్మడి నారాయణ, నవీన్, శ్రీరాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం మేడ్చల్ రూరల్ ఏఈ

మేడ్చల్, జూన్ 16(తెలంగాణ పత్రిక):- చెట్ల కొట్టివేత మరియు ఫీడర్ల నిర్వహణ పనుల నేపథ్యంలో మేడ్చల్ రూరల్ విద్యుత్ శాఖ పరిధిలో బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ/ఓపీ మేడ్చల్ రూరల్ తెలిపారు. బండమాధారం సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ రైలాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. దీంతో రైలాపూర్, గిర్మాపూర్ గ్రామాలతో పాటు ఇండస్ట్రియల్ ఫీడర్, రాక్ సాండ్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలు ప్రభావితమవుతాయని. అదేవిధంగా 11 కేవీ శ్రీరంగవరం ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఈ సమయంలో బండమాధారం, శ్రీరంగవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్వహణ పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య....మారం శ్రీనివాస్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 16:(తెలంగాణ పత్రిక):- ఎల్ కే జీ నుండి పై చదువుల వరకు లక్షల రూపాయలు ఫీజులు కట్టి తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని కావున ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన ఉచిత విద్యను వినియోగించుకోవాలని విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం వంటి అన్ని వసతులు ఉన్నాయి. పిల్లల ప్రతిభకు స్కూల్ పేరుతో సంబంధం లేదు. ప్రభుత్వ పాఠశాలల నుంచి చదివిన ఎంతోమంది నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లుగా స్థిరపడ్డారు" అని ఆయన గుర్తుచేశారు. ప్రైవేట్ ఫీజుల కోసం కట్టే లక్షల రూపాయలను పిల్లల పేరు మీద పొదుపు చేస్తే, వారి పై చదువులకు ఉపయోగపడుతుంది. కావున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం ఉంచి, పిల్లలను దగ్గరలోని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చేర్పించాలి. మన బడి - మన బాధ్యత అని మారం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



# టీజీ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేటీ

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌ను చర్చలకు ఆహ్వానించామని.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్ అండ్ బీలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టిందని.. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. యాదగిరిగుట్ట నిర్మించామని గొప్పలు చెబుతున్నారని, గుట్ట బిల్లులు కూడా రూ.350 కోట్లు బకాయిలు పెట్టారన్నారు. బిల్లుల కోసం ఈనెల 18న చలో హైదరాబాద్‌కు తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిందని మంత్రి తెలిపారు. సీఎంతో మాట్లాడి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చామన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరగా.. ఈరోజు సాయంత్రం వరకు చర్చించుకుని నిర్ణయం చెబుతామని వారు చెప్పారన్నారు. పత్రికల్లో వార్తల కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తమపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బట్టకాల్చి మీద వేస్తే కాలిపోతామని అనుకుంటున్నారని అన్నారు. 'మేం ఎంతకు కాంట్రాక్టులు ఇచ్చామో? చూస్తే హరీశ్ రావు తాను పొరపాటుగా మాట్లాడినట్లు ఒప్పుకుంటారు' అంటూ మంత్రి కోమిటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో వివిధ కమిషనరేట్ల పరిధిలోపలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి ఈ నేపథ్యంలోమంగళవారం ఈగల్ ఫోర్స్ పలుప్రాంతాల్లో ఏక కాలంలో దాడుల నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ పోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతంలో ఒక ముఠా హాస్టల్ తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమ లోని పలువురికి వీటిని విక్రయించినట్లు ఈ దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. ఈ డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు ఈ విచారణలో ఈగల్ టీం కనుక్కొంది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019 లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం..

-మొదటిపేజీ తరువాయి: హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.



**అదుపులోకి మంటలు..**

కాసేపటి తర్వాత మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో 60 ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే 8 నెలల నుంచి ఈ సర్వీస్ సెంటర్ గోదామును యాజమాన్యం మూసివేసింది.

# దేశ రాజధాని ఢిల్లీ జనాభా భారీగా పెరిగింది

-మొదటిపేజీ తరువాయి: దేశ రాజధాని ఢిల్లీ జనాభా అనూహ్యంగా పెరిగింది. జనగణన 2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ సర్వేలో ఢిల్లీ జనాభా 2.3 కోట్లు దాటినట్టు ప్రాథమికంగా తేలింది. 2011 జనాభా లెక్కల ప్రకారం 1.7 కోట్లుగా ఉన్న జనాభా, గత 15 ఏళ్లలో సుమారు 37.5 శాతం పెరగడం గమనార్హం. సెన్సస్ 2027లో భాగంగా చేపట్టిన 'హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్' తొలి దశ ప్రక్రియ ఏప్రిల్ 1న ప్రారంభమై జూన్ 14న ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు ఢిల్లీలోని 45,863 బ్లాకులలో పర్యటించి దాదాపు 76 లక్షల ఇళ్లు, 55 లక్షల కుటుంబాల వివరాలను నమోదు చేశారు. ఈ వివరాల ఆధారంగా జనాభాను ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే, ఈ గణాంకాలు తాత్కాలికమైనవేనని అధికారులు స్పష్టం చేశారు. 2027 ఫిబ్రవరిలో చేపట్టనున్న రెండో దశ 'జనాభా లెక్కింపు' తర్వాతే తుది జనాభా సంఖ్యను ఖరారు చేస్తారు. రెండో దశలో ప్రజల సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించనున్నారు. జిల్లా వారీగా చూస్తే, ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 28 లక్షల జనాభా ఉండగా, నైరుతి ఢిల్లీలో 25 లక్షల మంది నివసిస్తున్నారు. అత్యల్పంగా న్యూఢిల్లీ జిల్లాలో కేవలం 2 లక్షల జనాభా నమోదైంది. 2026 మధ్య నాటికి ఢిల్లీ జనాభా సుమారు 2.3 కోట్లకు చేరుకుంటుందని గతంలో వచ్చిన అంచనాలకు, తాజా గణాంకాలు దగ్గరగా ఉండటం విశేషం.

# మేడ్చల్‌లో ఘనంగా పెంచక్ సిలాట్ రాష్ట్రస్థాయి పోటీలు






-185 మంది క్రీడాకారుల ప్రతిభా ప్రదర్శన
జాతీయ స్థాయికి పలువురు ఎంపిక

మేడ్చల్, జూన్ 16(తెలంగాణ పత్రిక):- మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన పెంచక్ సిలాట్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘన విజయాన్ని సాధించాయి. ఈ నెల 14న జంగా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన 185 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, ఖమ్మం, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు ప్రీ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీపడ్డారు. పోటీల్లో క్రీడాకారులు చూపిన నైపుణ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులు మహారాష్ట్రలోని నాసిక్‌లో జూన్ 25 నుంచి 28 వరకు నిర్వహించనున్న 14వ జాతీయస్థాయి పెంచక్ సిలాట్ పోటీలకు ఎంపికైనట్లు పెంచక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ దశరథం, ప్రధాన కార్యదర్శి డి.దుర్గా సతీష్ గౌడ్ వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎంఆర్ స్కూల్స్ గ్రూప్ చైర్మన్ చామకూర శ్రీశైలం రెడ్డి, చామకూర సౌజన్య రెడ్డి, ముత్యాల గాంధీ యాదవ్, సీహెచ్ దశరథం హాజరై విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చామకూర శ్రీశైలం రెడ్డి, సౌజన్య రెడ్డి పెంచక్ సిలాట్ ప్రపంచంలోనే ప్రాచీన మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో ఒకటని, ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. స్పోర్ట్స్ కోటా సౌకర్యం కారణంగా విద్యా, ఉద్యోగ రంగాల్లో యువ క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో మంచిర్యాల జిల్లా క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకోగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ద్వితీయ స్థానాన్ని సాధించింది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారుల ఉత్సాహభరిత పాల్గొనికతో పోటీలు విజయవంతంగా ముగిశాయి. పెంచక్ సిలాట్ వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలకు ప్రోత్సాహం కల్పించేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు మరింత దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143